www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -130 సోమవారం 24 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## నేడు ఏలూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన..



**ఉపరాష్ట్రపతితో కలిసి వినూత్న మొక్కజొన్న వంగడం ఆవిష్కరణ**

**దేశంలోనే తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ మొక్కజొన్న వంగడం ఇదే**

**ముసునూరులోని గోర్మే పాప్‌కార్నికా ప్లాంట్‌లో ఈ కార్యక్రమం**

**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ఈ ప్రయోగం లక్ష్యం**

**అమరావతి, ఆగస్టు23(ప్రజావినికిడి):** ముఖ్యమంత్రి చంద్రబాబు (ఆగస్టు 24) ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ (జన్యుపరంగా మార్పు చేయని) పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ మిగతా2లో...

## 'మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా'

**విశాఖ వేదికగా 'బ్రిక్స్' క్రీడా తీర్మానం.. కీలక ప్రతిపాదనలు చేసిన భారత్**




**విశాఖపట్నంలో ముగిసిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం**

**క్రీడల్లో పరస్పర సహకారానికి సభ్య దేశాల ఉమ్మడి ప్రకటన**

**క్రీడా ఉత్పత్తుల తయారీ, సంప్రదాయ క్రీడలపై భారత్ కీలక ప్రతిపాదనలు**

**'మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా' నినాదంతో ముందుకు వెళ్లాలన్న కేంద్ర మంత్రి**

**భేటీకి ముందు విశాఖలో బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్**

**విశాఖపట్నంఆగస్టు 23(ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా జరిగిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం-2026 విజయవంతంగా ముగిసింది. క్రీడారంగంలో సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన 'బ్రిక్స్ క్రీడా ఉమ్మడి ప్రకటన'కు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. చర్చలు, పరస్పర గౌరవం, సమ్మిళితత్వంతో ముందుకు సాగాలని దేశాలు పునరుద్ఘాటించాయి. మిగతా2లో...

## లిక్కర్ రవాణా కేసు.. ఎపి మాజీ మంత్రి కారుమూరి అరెస్టు



**హైదరాబాద్,ఆగస్టు 23((ప్రజావినికిడి):** వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి వైసిపి నేత కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్ అయ్యారు. ఇడి అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. మిగతా2లో...

## తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేయండి

**● లండన్‌లో తెలుగు ప్రవాసులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు**




**హైదరాబాద్,ఆగస్టు 23(ప్రజావినికిడి):** తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లోని తెలుగు ప్రవాసులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆదివారం లండన్‌లోని తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై ఈ సందర్భంగా వారితో చర్చించారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేస్తూ, రాష్ట్రానికి రాయబారులుగా నిలవాలని కోరారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు హాజరుకావాలని కోరారు. పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రవాసాంధ్రులు సహకారాన్ని అందించాలని కోరారు.అన్ని విషయాలపై మాట్లాడుతూ కేంద్ర విదేశీ వ్యవహారాల మిగతా2లో...

## కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి



**- సెప్టెంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్త నిరసనలు**

**- బాకీ కార్డు పేరుతో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్,ఆగస్టు 23(ప్రజావినికిడి):** వంద రోజుల్లోనే ఆరుగ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా అమలు చేయకుండా ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి మోగించనుంది. కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. వచ్చేనెల రెండు నుంచి వారంరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ సీనియర్ నాయకులు, మిగతా2లో...

## తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు..




## మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం

**కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై నేడు సమీక్ష**

**ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదు : సీజేపీ**




**ముంబయి:ఆగస్టు 23(ప్రజావినికిడి):** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ... కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి

మిగతా2లో...

## జమిలికి ఎన్డీఏ కసరత్తు!

● కూటమి అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల్లో అసెంబ్లీలు ముందుగానే రద్దు ● ప్రణాళికలు రచిస్తోన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ● ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత ● రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చ ● ఈ ఏడాది శీతాకాల సమావేశాల్లో నివేదిక సమర్పించే అవకాశం ● 2029లోనే 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్'కు సమాలోచనలు



# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కమిటీతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులంతా ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టేలా కార్యాచరణను విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలేవీ సంపూర్ణంగా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. వెయ్యి రోజులు పూర్తయినా హామీలను సంపూర్ణంగా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, అవినీతి, అరాచకాల పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను మోసం చేసిందో ప్రతి వర్గానికి అర్థమయ్యేలా వివరించేందుకు వచ్చేనెల రెండు నుంచి భారీ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.
కార్యక్రమాలు కేవలం హామీల చుట్టూ కాకుండా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక చోటుచేసుకున్న వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రధానంగా ప్రస్తావించాలని సూచించారు.
కాంగ్రెస్ ఇచ్చిన హామీల బకాయిలను మరోసారి 'బాకీ కార్డుల' రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. రైతు కూలీలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, యువతకు ప్రతి నెలా ఇస్తామన్న ఆర్థిక సహాయం ఎంత మేరకు పేరుకు పోయిందో ఈ బాకీ కార్డుల ద్వారా ప్రజలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు.
వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మెన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్లు సహా అన్ని స్థాయిల నాయకులు పాల్గొనాలని కోరారు. నిరసన కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించాలని సూచించారు.

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్టు వెల్లడించింది. జులై 25న ఆందోళన విరమించే సమయంలో కేంద్రం తమకు పలు హామీలు ఇచ్చిందని సీజేపీ తెలిపింది. వాటి అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారికంగా తమకు తెలియజేయలేదని పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాటను నమ్మి ఉద్యమాన్ని విరమించామనీ, తమ విశ్వాసాన్ని బలహీనతగా భావించొద్దని సీజేపీ హెచ్చరించింది. హామీల అమలుకు అవసరమైన అన్ని చర్యలనూ పరిశీలిస్తామనీ, అందులో మరోసారి శాంతియుత మరోసారి శాంతియుత దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అవకాశమూ ఉందని స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయడం, వేరే అర్థం చెప్పడం లేదా విస్మరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించింది. అలా జరిగితే దేశ యువతకు చేసిన వాగ్దానానికి ద్రోహంగా భావిస్తామని స్పష్టం చేసింది. **ఎఫ్ఐఆర్లపై సుప్రీంకోర్టులో విచారణ** ఇటీవల ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం కూడా కీలకంగా మారింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఆందోళనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్ల సమగ్ర జాబితాను సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరినట్టు సీజేపీ తెలిపింది. సుప్రీంకోర్టు ఈ జాబితాను మూడుసార్లు కోరిందనీ, కేసులను కొట్టివేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను వినియోగించే అంశాన్ని పరిశీలించేందుకు ఈ వివరాలు అవసరమని వివరించింది. అయితే కోర్టు పదేపదే కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆరోపించింది. **'యువతను మోసం చేస్తున్నారా?'** సుప్రీంకోర్టు విచారణ అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్, న్యాయ వ్యవహారాల విభాగం బాధ్యురాలు రత్నా సింగ్ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసినట్టు పార్టీ తెలిపింది. కేంద్రంతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల ఆధారంగానే ఉద్యమాన్ని విరమించామని, ఇప్పుడు వాటి అమలులో జాప్యం జరుగుతుండటం యువతను మోసం చేసినట్లేనని వారు అభిప్రాయపడినట్టు పేర్కొంది. ముఖ్యంగా నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్లను ఉపసంహరించడం, విద్యార్థులు లేదా శాంతియుత ఆందోళనకారులపై భవిష్యత్తులో శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా హామీ ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత కావాలని సీజేపీ కోరుతోంది. **నీట్ బాధిత కుటుంబాలకు పరిహారం** సీజేపీ డిమాండ్లలో మరో కీలక అంశం నీట్ యూజీ వివాదం. పేపర్ లీక్ కారణంగా మేలో పరీక్ష రద్దు కావడం, దాని తర్వాత కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ అంశంపైనా కేంద్రం హామీ ఇచ్చిందని చెప్తోంది. అయితే పరిహారం, ఎఫ్ఐఆర్ల ఉపసంహరణ సహా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం తమను అధికారికంగా సంప్రదించలేదని ఆరోపించింది. ఇక ఇటీవల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్చ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది.

# 'మేక్ ఇన్ ఇండియా,ప్లే ఇన్ ఇండియా'

(మొదటి పేజీ తరువాయి)

భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల క్రీడా మంత్రులు, సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధి, భవిష్యత్ సహకారంపై కీలక ప్రాధాన్యతలను చర్చించారు. సమావేశాన్ని ప్రారంభించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేవలం ప్రకటనలకే పరిమితం కాని బలమైన బ్రిక్స్ క్రీడా భాగస్వామ్యాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. "అథ్లెట్లు, కోచ్‌ల మార్పిడి, ఉమ్మడి పోటీలు, క్రీడా విజ్ఞానాన్ని పంచుకోవడం వంటి అంశాల్లో వాస్తవ వేదికలను సృష్టించాలి" అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ తన క్రీడా వ్యవస్థను సమూలంగా మారుస్తోందని, క్షేత్ర స్థాయి నుంచి పతకాల వేదిక వరకు అవకాశాలను సృష్టిస్తోందని మాండవీయ వివరించారు. క్రీడా వస్తువుల తయారీని బలోపేతం చేయడానికి భారత్ చేస్తున్న కృషిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. "మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా, గ్రో విత్ ఇండియా" నినాదంతో ప్రపంచ తయారీదారులు, టెక్నాలజీ కంపెనీలు, పెట్టుబడిదారులను భారత్‌కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భారత్ మూడు కీలక కార్యక్రమాలను ప్రతిపాదించగా, వాటికి సభ్య దేశాల నుంచి విస్తృత మద్దతు లభించింది. 1. వర్కింగ్ గ్రూప్: క్రీడా విజ్ఞానం, అథ్లెట్ల ప్రదర్శన, పాలన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఆవిష్కరణలలో సహకారాన్ని పెంచేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2. క్రీడా వస్తువుల తయారీ సదస్సు: క్రీడా వస్తువుల తయారీ, టెక్నాలజీ, వాణిజ్యం వంటి అంశాలపై 2026 నవంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తొలి సదస్సు నిర్వహించాలని ప్రతిపాదించారు. 3. సాంప్రదాయ క్రీడల ప్రదర్శన: బ్రిక్స్ దేశాల సాంప్రదాయ, దేశీయ క్రీడలను ప్రదర్శించేందుకు అక్టోబర్ 12, 13 తేదీల్లో అహ్మదాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం జరపాలని నిర్ణయించారు. అంతకుముందు, మంత్రులు, ప్రతినిధులు విశాఖలో జరిగిన 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల బ్రిక్స్ దేశాల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబించింది. భారత్ అధ్యక్షతన క్రీడారంగంలో సాధించిన పురోగతిని సభ్య దేశాలు స్వాగతించాయి.

# దక్షిణాదికి ధరల దడ

**న్యూఢిల్లీ ఆగస్టు 23(ప్రజావినికిడి):** నిత్యావసర సరుకుల ధరలు దక్షిణాది రాష్ట్రాల్లో భారీగా పెరుగుతుండటం సంచలనంగా మారింది. గత రెండేండ్లలో బియ్యం, పాలు, చక్కెర, ధనియాలు, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. ఉప్పు ధర మాత్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంది. వినియోగదారుల వ్యవహారాల శాఖకు చెందిన ధరల పర్యవేక్షణ విభాగం డాటాను విశ్లేషించి సౌత్ ఫస్ట్ నివేదిక విడుదల చేసింది. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే ఈ ధరల ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు నివేదిక చెప్పింది. కేరళలో ప్రతి ఏడాది సరిపోయే డాటా లేకపోవడంతో ఆ రాష్ట్రాన్ని కొన్నింటికే పరిమితం చేస్తున్నట్టు సౌత్‌ఫస్ట్ తెలిపింది. **సన్‌ఫ్లవర్ నూనె ధరల్లో భారీ పెరుగుదల..** సన్‌ఫ్లవర్ నూనె ధరలు అంచనాలకు మించి పెరిగిపోయాయి. 2024 నుంచి 2026 వరకు పరిశీలిస్తే ఒక్కో రాష్ట్రంలో తేడా గణనీయంగా పెరిగింది. తెలంగాణలో కిలో నూనె రూ.110 నుంచి రూ.192కి, కర్ణాటకలో రూ.114.38 నుంచి రూ.192.25కి, తమిళనాడులో రూ.115.71 నుంచి రూ.19 3.58కి, ఏపీలో రూ.115.50 నుంచి రూ.18 8.67కి పెరిగింది. **చేదెక్కిన చక్కెర..** సౌత్‌ఫస్ట్ నివేదిక ప్రకారం చక్కెర ధరల్లోనూ గణనీయంగా పెరుగుదల కనిపించింది. కర్ణాటకలో కిలో చక్కెర రూ.43 నుంచి రూ.53.34కి, తమిళనాడులో రూ.44.28 నుంచి రూ.53.58కి, ఏపీలో రూ.43.50 నుంచి రూ.49కి, తెలంగాణలో రూ.40.50 నుంచి రూ.45కి పెరిగింది. **అన్ని రాష్ట్రాల్లో పెరిగిన పాల ధరలు..** పాల




ధరలు నాలుగు రాష్ట్రాల్లోనూ గణనీయంగా పెరిగాయి. లీటరు పాల ధర కర్ణాటకలో రూ.43.50 నుంచి రూ.51.97కి, తెలంగాణలో రూ.57.20 నుంచి రూ.67.64, ఏపీలో రూ.56 నుంచి రూ.60.52కి, తమిళనాడు రూ.41.67 నుంచి రూ.44.53కి పెరిగింది. **బియ్యం ధరల్లో భారీ మార్పులు** బియ్యం ధరలు కూడా సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. తెలంగాణలా కిలో బియ్యం ధర రూ.41.80 నుంచి రూ.57.64కి పెరిగింది. కర్ణాటకలో రూ.48.25 నుంచి రూ.61.72కి, తమిళనాడులో రూ.48.44 నుంచి రూ.60.25కి, ఏపీలో రూ.51 నుంచి రూ.55.44కి పెరిగింది. పెరిగినవి ఎక్కువ.. **తగ్గినవి తక్కువ** 2024 నుంచి 2026 వరకు కందిపప్పు, ఎర్ర మిరపకాయలు, పసుపు రేట్లు కొద్ది మేర తగ్గాయి. ఉప్పు మాత్రం రాష్ట్రాన్ని బట్టి పెరగడం, తగ్గడం జరిగింది. పంటల ఉత్పత్తి, సాగు విస్తీర్ణం, నిల్వలు, సేకరణ, దేశీయ, అంతర్జాతీయ ధరలు ఈ నాలుగు రాష్ట్రాల్లో వంటింటి సరుకుల ధరలపై ప్రభా వం చూపించాయని సౌత్‌ఫస్ట్ వెల్లడించింది. **తెలంగాణలో పెరుగుతున్న ఉల్లి ధరలు.. మహారాష్ట్ర నుంచి తగ్గిన సరఫరా** తెలంగాణలో ఉల్లి ధరలు ఒక్కసారిగా రెట్టింపు అయ్యాయి. మొన్నటి వరకు రూ.20- రూ.30 ఉన్న కిలో ఉల్లి ధర ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతుండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.60 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. నగరంలోని మలక్‌పేట్ మార్కెట్‌లో క్వింటాల్ గతంలో రూ.2,500- రూ. 3,000 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.4,500-రూ.5,000కు చేరింది. మహారాష్ట్ర , కర్నూల్, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణకు ఉల్లి సరఫరా తగ్గిందని వ్యాపారులు పేర్కొన్నారు. దీంతో పాటు ఖరీఫ్‌లో ఎల్ నినో ప్రభావం, వర్షాకాలంలో పంట సాగు ఆలస్యం కావడం వల్ల అన్ని ప్రాంతాల్లో దిగుబడి తగ్గింది. దీంతో మార్కెట్‌కు సరుకు రాక తగ్గిపోవడంతో డిమాండ్ పెరిగి ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ఉల్లి ధరలు పెరుగుతుండటంపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసరమైన ఉల్లిని కిలోకు రూ.60, రూ.70 చెల్లించి కొనుగోలు చేయడం భారంగా మారిందని వాపోతున్నారు. ఉల్లి ధరలు పెరగడంతో హోటళ్ళు, రెస్టారెంట్లపై కూడా ప్రభావం పడుతున్నది. వంటల తయారీలో ఉల్లి వినియోగం ఎక్కువగా ఉండటంతో.. రెస్టారెంట్లలో ఉల్లిపాయకు ప్రత్యేక ధరలు వసూలు చేస్తున్నారు.

# తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిత్వ శాఖ ఆయనను అమెరికా వెళ్లకుండా అడ్డుకుందని, రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. దీనికి సంబంధించిన అన్ని విషయాలనూ ఆయన హైదరాబాద్ వచ్చాక మాట్లాడుతానని తెలిపారు. ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. అనుమతి నిరాకరణ నేపథ్యంలో ఆయనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, పార్టీ నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. షెడ్యూల్ ప్రకారం లండన్‌లో తన సమావేశాలు ముగిశాయని వెల్లడించారు. మూడు రోజుల పర్యటనలో అద్భుతమైన మద్దతు లభించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి బోస్టన్ వెళ్లాల్సి ఉందనీ, అయితే కేంద్రం నిరాకరించడంతో తిరిగి హైదరాబాద్ కు బయలుదేరుతున్నట్టు వివరించారు.

# లిక్కర్ రవాణా కేసు..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నగదు లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్టు అయ్యారు.
అరెస్టు అయిన వారిలో కారుమూరి నాగేశ్వర రావు కుమారుడు సునీల్ కుమార్, ఎపి బేవరేజెస్ మాజీ ఎంపి వాసుదేవ రెడ్డి, రాజ్‌కెసి రెడ్డి ఉన్నారు. లిక్కర్ రవాణా టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను ఫ్రంట్ కంపెనీగా ఉపయోగించినట్లు ఇడి అనుమానిస్తోంది. ఈ కేసులో హవాలా లావాదేవీలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది.

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

**హైదరాబాద్,ఆగస్టు 23(ప్రజావినికిడి):** ఆటో కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామనీ, వారు తమ సమ్మెను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డీజిల్,పెట్రోల్ ఆటోలను రెటిరోఫిట్మెంట్ చేసుకోవడా నికి రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నామని తెలిపారు. 2015 తర్వాత ఆటో చార్జీలను పెంచలేదనీ, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ఆటో చార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఆ కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని భరోసానిచ్చారు. ఇప్పటికే క్యాబినెట్‌లో ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆటో కార్మికులపై ఆర్థిక భారం తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చే రెట్రోఫిట్మెంట్‌కు రూ.1.50 సహాయం అందించాలని నిర్ణయం జరిగిందని వివరించారు. పాత ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకునే వారికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని హామీనిచ్చారు. హైదరాబాద్‌లో దశలవారీగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని హామీనిచ్చారు.

# తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు..

**హైదరాబాద్:(ప్రజావినికిడి):** వాయవ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీనికి అనుబంధంగా సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఎత్తుకు వెళ్లేకొద్దీ ఇది నైరుతి దిశగా వంగి ఉందని అధికారులు తెలిపారు. అలాగే రుతుపవన ద్రోణి కూడా వాయవ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం మీదుగా కొనసాగుతుండటంతో రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వీటితో పాటు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో 'ఎల్లో అలర్ట్' ప్రకటించారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో రాగల 48 గంటల పాటు ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని, నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. రాబోయే వారంలోనూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కొనసాగుతాయని, ఆగస్టు 24, 25 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లోనూ, ఆగస్టు 26 నుంచి 29 వరకు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.



# నేడు ఏలూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన..

(మొదటి పేజీ తరువాయి)

విత్తనాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఏలూరు జిల్లా ముసునూరులోని గోర్మే పాప్‌కార్నికా సంస్థ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. రైతులు పండించిన పంటకు విలువ జోడించి, ప్రాసెసింగ్, బ్రాండింగ్‌తో మార్కెట్‌కు తరలించడం ద్వారా వారి ఆదాయం పెంచాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ క్రమంలో ముసునూరు వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. గోర్మే పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో ఈ కొత్త వంగడాన్ని అభివృద్ధి చేశారు.
ప్రస్తుతం ఈ సంస్థ దేశవ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పాప్‌కార్న్ మొక్కజొన్నను సాగు చేస్తూ, వేలాది మంది రైతులతో భాగస్వామ్యం కలిగి ఉంది. ముసునూరులో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్, ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. దేశంలోని వేలాది సినిమా థియేటర్లకు పాప్‌కార్న్ సరఫరా చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది.

**సీఎం పర్యటన వివరాలు**

సీఎం చంద్రబాబు సోమవారం ఉదయం 9:55 గంటలకు తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, 10:15 గంటలకు ముసునూరు మండలం కాట్రేనిపాడుకు చేరుకుంటారు. ఉదయం 10:45 గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 11 గంటలకు జరిగే హైబ్రిడ్ మొక్కజొన్న విత్తన ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిశాక, మధ్యాహ్నం 1:20 గంటలకు తిరిగి రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం 24 ఆగస్టు 2026

# ఆలయ భూములను పరిరక్షించేంతవరకు పోరాటం కొనసాగుతుంది.

## ఆలయ భూముల పరిరక్షణ కమిటీ పిలుపు..



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో నీజగద్గిరిగుట్టలో నెలకొన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించినటువంటి 14 ఎకరాల 10 గుంటల భూమి ని కాపాడాలని కోరుతూ నేడు అఖిలపక్షల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లో రిలే నిరాహార దీక్షను కొనసాగించడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం ప్రారంభించగా దీక్షలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ జనసేన అధికార ప్రతినిధి సతీష్ బిజెపి నాయకులు మాధవులు టీజేఎస్ నాయకులు ఎర్రవీరన్న కార్మిక నాయకులు దుర్గయ్య లు కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి హద్దులు నిర్ణయించి దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకునేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని అందులో భాగంగానే నేడు నిరాహార దీక్షలో కూర్చున్నామని ఒకవేళ అధికారులు ఇంకా నిర్లక్ష్యం వహిస్తే అధికారులకు వ్యతిరేకంగా పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 12 వారాల్లోనే సర్వే నిర్వహించాల్సిందిగా ఉన్నప్పటికీ గత నెల రోజుల నుండి ఎమ్మార్వోకి అలాగే కలెక్టర్ కు వినతి పత్రాలు ఇస్తున్నప్పటికీ వారు పట్టించుకోకపోవడం హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకపోవడమేనని వచ్చే వారం రోజుల్లో సర్వే నిర్వహించకపోతే హైకోర్టులో వారు దోషులుగా నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ పోరాటంలో కలిసి వచ్చే వారందరినీ కలుపుకొని ప్రజలను చైతన్యవంతం చేసి భూములను కాపాడుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు కోశాధికారి సదానంద ప్రజానాట్య మండల అధ్యక్షులు బాబు యువజన కార్యదర్శి వెంకటేష్ ఎం సిపిఐ నాయకులు రవీందర్ గౌడ్ జనసేన నాయకురాలు అనుపమ మహేష్ ఆకుల సతీష్ టీం ఆకుల సతీష్, జయశంకర్ గౌడ్, పులిబలరామ్ సిపిఐ నాయకులు వెంకటేష్, సోమయ్య, ఇమామ్ జంబు చంద్రయ్య, శ్రావణ్, ఉపేందర్ లతోపాటు జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం..

## బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మదీనాగూడ ఆదిత్య బ్లడ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన మరియు ఉచిత వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 150 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రక్తదానం ఆపదలో ఉన్న మరొకరికీ ప్రాణధానమని అన్నారు. ఆరోగ్యంతో ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,ఐవిఎఫ్ ప్రగతి నగర్ సభ్యులు చిట్టుమల్ల.అజయ్ కుమార్,టి. సంతోష్ కుమార్,కె.భార్గవవై.సతీష్ కుమార్,పి.సనత్ కుమార్,కె.రాంబాబు,జి.సప్తగిరి,బి.భరత్ కుమార్, పి.పవన్ కుమార్,ఎస్.మనీష్ కుమార్,టి. నికేష్ నికేష్ కుమార్,ఎన్.హరికృష్ణ,ఎన్.పూర్ణ చందర్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కృష్ణ మంజరి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి అంటే ప్రకృతి పండగ

**యువత నెలకొల్పే మండపాల్లో మట్టి గణపతి విగ్రహాలకు ప్రాధాన్యత నివ్వాలి.**

**జాగృతి అభ్యుదయ సంఘం మట్టి గణపతి విగ్రహాల ప్రచార కార్యక్రమంలో**

**మాజీ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్**



**హైదరాబాద్, ఆగష్టు 23, (ప్రజావినికిడి):**
వినాయక చవితి అంటే ప్రకృతిని పూజించే పండగ అని,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (PoP)తో తయారు చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా సహజమైన మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని ఆయన పిలుపునిచ్చారు. మట్టి గణపతిని పూజించడం ద్వారా మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు ప్రకృతిని, జల వనరులను కూడా పరిరక్షించవచ్చని తెలిపారు. మట్టి గణపతులను పూజించిన అనంతరం మంచినీటిలో నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా వినాయక చవితిని జరుపుకోవచ్చని మధుయాష్కీ గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా మట్టి గణపతికి జై కొడుతూ, పర్యావరణహితమైన వినాయక చవితిని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్,బి.ఎన్.రెడ్డి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుటం సదాశివుడు, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, యన్.శరత్ బాబు,మహేష్, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు నిత్యాన్నదాన ట్రస్ట్ సత్రం డైరెక్టర్ గా కుంట సిద్ధిరాములు నియామకం..






**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో కుంట సిద్ధిరాములు అలాగే ఆయన సతీమణి పద్మని ట్రస్ట్ సత్రానికి డైరెక్టర్ గా నియమించారు. ఈ సందర్భంగా వారు శాలువాతో సత్కరించి నియామక పత్రం అందజేశారు. అనంతరం వారికి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు.

# పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలి

## ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ పంచాయతీ ఎంప్లాయిూస్ జాతీయ అధ్యక్షులు క్రిస్టోఫర్ జౌసెకా




**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి):**
పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,వారికి ప్రభుత్వ పే స్కేల్ అమలు చేయాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ పంచాయతీ ఎంప్లాయిూస్(ఎఐటియుసి) జాతీయ అధ్యక్షులు క్రిస్టోఫర్ జౌసెకా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు కార్మిక హక్కుల పరిరక్షణకు దేశ వ్యాప్తంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ పంచాయతీ ఎంప్లాయిస్(ఎఐటియుసి) జాతీయ కౌన్సిల్ సమావేశం ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన క్రిస్టోఫర్ జౌసెకా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, ప్రజా సేవలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, ఎన్నికల విధులు, ఓటర్ల జాబితా సవరణలో ఇవల్ పనిచేయడం వంటి అనేక కీలక బాధ్యతలను పంచాయతీ కార్మికులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజాస్వామ్య వ్యవస్థకు పంచాయతీలు పునాది వంటివని,వాటి పనితీరులో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పంచాయతీ కార్మికులకు నెలకు కనీసం రూ.26 వేల వేతనం చెల్లించాలని, వారిని ఇఎస్ పిఎఫ్ పరిధిలోకి తీసుకురావడంతో పాటు ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత కల్పించాలని కోరారు. దేశంలో సుమారు 6.12 లక్షల గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ఒక్కో పంచాయతీలో సగటున 10 నుంచి 15 మంది కార్మికులు పనిచేస్తున్న నేపథ్యంలో దాదాపు 30 లక్షల మంది పంచాయతీ కార్మికులు ఉన్నట్లు తెలిపారు. పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న డిమాండ్ 1984లో గోవాలో ఉద్యమం ప్రారంభమైందని తెలిపారు. ఈ డిమాండ్ సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**కనీస వేతనాల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం..**

కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ కార్మికుల ప్రయోజనాల కంటే యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. కాంట్రాక్ట్,ఫిక్స్ టర్మ్ ఉద్యోగాలను ప్రోత్సహించడం ద్వారా శాశ్వత ఉద్యోగాలు, ఉద్యోగ భద్రతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. కనీస వేతనాల అమలులోనూ కేంద్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. కార్పొరేట్, వ్యాపార వర్గాల ప్రయోజనాల కంటే కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యువత, కార్మికులు తమ హక్కుల కోసం ఆందోళనలు చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించకుండా నిరసనలపై పోలీసు చర్యలకు దిగడం సరైన విధానం కాదని విమర్శించారు. అధ్యక్షత వహించిన ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సోదరభావం వంటి రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పిఎఫ్,ఇఎస్ఐ, కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ తదితర డిమాండ్లపై దేశవ్యాప్తంగా పోరాటాలను విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి నామ్ చౌహన్, కార్యదర్శి ఎల్జిబెత్, కోశాధికారి రాహుల్ జాదవ్, తెలంగాణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరాజం, ఉప ప్రధాన కార్యదర్శి మల్లయ్య, కోశాధికారి రాంచంద్రయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు అంజనేయులు, ఎఐటియుసి నాయకురాలు హసీనాబేగంతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

# బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ పరిధిలో అలాగే రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లోని శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ మరియు శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఆనందంగా జీవించాలని, నియోజకవర్గంలో శాంతి,అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి నిదర్శనం, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తొలి తరం స్వతంత్ర యోధులు టంగుటూరి



**హైదరాబాద్, ఆగష్టు 23(ప్రజావినికిడి)**
తొలి తరం స్వతంత్ర సమరయోధులు త్యాగధనులు దక్షిణ భారతదేశానికి తొలి చివరి ప్రధాని ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 155వ జయంతి వేడుకలు పుష్పాంజలి ప్రకాశం అభివృద్ధి అలాగే అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం అసెంబ్లీ వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ, టంగుటూరి ప్రకాశం చేసిన దేశ సేవ మరవ లేనిదని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, టంగుటూరి ప్రకాశం పంతులుకి భారతరత్న బిరుదు ప్రధానం చేయవలసిన అవసరం ఉందని దానికి కృషి చేస్తానని చెప్పారు సమస్త ప్రధాన సలహాదారు రుద్రరాజు పద్మరాజు మాట్లాడుతూ, ప్రకాశం పంతులు తొలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అని ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు చాలా ఉన్నాయని కొనియాడుతూ వారి దూర దృష్టి వారి తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ బుద్ధి రాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రకాశం పంతులు విలువలు కలిగిన రాజకీయ నేత అని దార్శనికుడు అని గ్రామ స్వరాజ్యానికి కృషి చేశారని ఆయనకు భారతరత్న ఇవ్వాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రముఖ సినీ గేయ రచయిత శ్రీ రామదాసు టంగుటూరు రచించిన సురపరిచిన జయజయ హో ఆంధ్ర కేసరి గీతం ఆవిష్కరించబడింది. ఇంకా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్వి సుబ్రహ్మణ్యం మాజీ చీఫ్ సెక్రటరీ, రుద్రరాజు పద్మరాజు సంస్థ ముఖ్యసలహాదారు మాజీ చీఫ్ విప్ స్వర్గీయ పీవీ నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ శ్రీమతి వాణి సురభి ప్రకాశం మనవరాలు శ్రీమతి సరోజ ప్రముఖ సినీ దర్శకులు ఆదిత్య మాజీ న్యాయమూర్తి మాల్యాద్రి నివాళి అర్పించారు. అలాగే ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ సభ్యులు సర్వసరి డాక్టర్ పి మోహన్, వక్కలంక శ్రీనివాస్ రావు, నిరంజన్ దేశాయ్, హనుమంతరావు రాజశేఖర్ రామ్మోహన్ రెడ్డి రాధాకృష్ణ మంగపతి రావు వక్క లంక శ్రీనివాసరావు ఎన్ ఎస్ ఎన్ మూర్తి శివన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాల పండుగ



**వాజేడు,ఆగష్టు 23,(ప్రజావినికిడి):**
ములుగు జిల్లా వాజేడు మండలం కొరకల్ గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ఘనంగా బోనాల పండుగను . డప్పు వాయిద్యాల తో బొడ్రాయి దగ్గర నుండి ర్యాలీగా ముత్యాలమ్మ గుడి దగ్గరికి చేరుకొని అమ్మవారికి మొక్కలు సమర్పించిన గ్రామస్తులు తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం బోనాల పండుగ కొరకల్ గ్రామంలో ప్రతి ఇంటి నుండి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించడం గ్రామ అభివృద్ధికి ఎంతో శ్రేయస్కరం అని అన్నారు
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బొల్లె కృష్ణర్జునరావు. రంగు సాంబమూర్తి పానేం సురేష్ దర్ర రఘుబాబు ఐతంరాజు ఆదినారాయణ గగ్గూరి సాయికుమార్ గగ్గూరి ఆనందరావు కుదురుపాక నాగరాజు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరణ చెయ్యాలి**

**జన జాగరణ యాత్రకు బయలుదేరిన ఉపాధ్యాయులు**




**వాజేడు,ఆగష్టు 24,(ప్రజావినికిడి):** సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరణ చెయ్యాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూషరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో చేపట్టిన జన జాగరణ యాత్రకు వాజేడు మండలం ఉపాధ్యాయులు బయలుదేరారు.మండలం అధ్యక్షులు కోరిక స్వరూప్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు.స్వరూప్ సింగ్ మండల అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులకు భరోసా కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు.సిపిఎస్ విధానంలో రిటైర్డ్ అయినటువంటి ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులను గుర్తు చేశారు. రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పెన్షన్ కన్నా తక్కువ మొత్తంలో పెన్షన్ తీసుకుంటున్నారని,వారి కుటుంబ ఖర్చులకు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కంచు ప్రభాకర్, వాజేడు మండలం ఉపాధ్యక్షులు రాజేష్,నాగార్జున,శ్రీకాంత్, కోశాధికారి రాజేష్,ఇమ్రాన్, ప్రసాద్,వినోద్, రాజు, చంద్రమౌళి, అశోక్,ప్రశాంత్,నజీమ్,మైబిల్లి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆదివాసీ చట్టాలకు అనుగుణంగా భూమి రీ సర్వే జరగాలి

## ఏజెన్సీ భూ రీ-సర్వే 1/70 చట్టానికి అనుగుణంగానే జరపాలి

**వాజేడు,ఆగష్టు 23,(ప్రజావినికిడి):**

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం చేపడుతున్న భూ రీ-సర్వేను 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టం నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పాయం జానకి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములకు ప్రత్యేక రక్షణ ఉందని, రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ స్ఫూర్తికి అనుగుణంగా భూ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు. 1/70 నిబంధనల ప్రకారం గిరిజనుల భూములు గిరిజనేతరుల చేతుల్లోకి అక్రమంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

**రీ-సర్వే సమయంలో ప్రతి భూమి చరిత్రను పరిశీలించాలి:**

భూమి అసలు పట్టాదారు ఎవరు? ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉంది? గతంలో ఏమైనా అమ్మకం,కౌలు, తనఖా లేదా ఇతర రూపంలో బదలాయింపు జరిగిందా? ఆ బదలాయింపు 1/70 నిబంధనలకు అనుగుణంగా ఉందా? అనే అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.

గిరిజన భూమి గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నట్లు తేలితే, కేవలం ప్రస్తుత ఆక్రమణ లేదా రికార్డుల ఆధారంగా హక్కులు నమోదు చేయకుండా 1/70 ప్రకారం విచారణ జరిపి, అక్రమ బదలాయింపులను గుర్తించి గిరిజనులకు




భూమిని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ న్యాయ సేవా సంస్థ ఎఫ్ఎక్యూ,లో కూడా 1/70కు విరుద్ధంగా బదలాయించిన గిరిజన భూమి పునరుద్ధరణకు సంబంధిత ఎల్ టి ఆర్,అధికారులను ఆశ్రయించవచ్చని పేర్కొంది.

**గ్రామసభ సమక్షంలో సర్వే చేయాలి:**

రీ-సర్వే ప్రక్రియలో సంబంధిత గ్రామాల గిరిజనులు, గ్రామసభ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చి,భూముల వాస్తవ స్థితిని వారి సమక్షంలో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భూముల రికార్డుల్లో పొరపాట్లు, అక్రమ ఆక్రమణలు, అనుమానాస్పద బదలాయింపులు ఉంటే వాటిని ప్రత్యేకంగా గుర్తించాలని కోరారు.

**అక్రమ బదలాయింపులకు చట్టబద్ధమైన ముగింపు:**

1/70 నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూ బదలాయింపులను రీ-సర్వేలో గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించి, సంబంధిత

ఎల్ టి ఆర్,అధికారుల ద్వారా విచారణ చేపట్టాలని అన్నారు.ఏజెన్సీ భూముల రక్షణ విషయంలో రీ-సర్వే కేవలం కొలతలకు పరిమితం కాకుండా గిరిజనుల భూ హక్కుల పరిరక్షణకు ఉపయోగపడే ప్రక్రియగా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి..**

ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న రీ-సర్వేకు సంబంధించి 1/70 నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసేలా రెవెన్యూ,సర్వే, గిరిజన సంక్షేమ శాఖల అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమాలను వెలుగులోకి తెస్తే

# రిపోర్టర్లపైనే కేసులు..

**అధికారుల కనుసైగల్లో బిల్డర్ల దందా.?**

**మున్సిపల్ అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా నిర్మాణాలు..**

**2 అంతస్తులకు అనుమతులు 8 అంతస్తుల వరకు నిర్మాణాలు..**

**కోర్టు స్టేలను అడ్డుపెట్టుకుని అక్రమ అంతస్తులు..**

**నాణ్యతకు తిలోదకాలుప్రమాదాలు జరిగినప్పుడే అధికారుల హడావుడి..**

**నాలుగు రోజుల్లో మళ్లీ అదే అక్రమ నిర్మాణాల తంతు**

**స్థానిక ప్రజా ప్రతినిధుల, రాజకీయ నాయకుల కనుసైగల్లోనే నిర్మాణాల దందా.?**

**అక్రమ నిర్మాణాలపై కథనాలు రాస్తే ఎక్స్టార్షన్ పేరుతో అక్రమ కేసులు..**



**హైదరాబాద్,(ప్రజావినికిడి):**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఒకప్పుడు నిర్మాణ రంగంలో అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారే బిల్డర్లుగా నిర్మాణాలు చేసేవాళ్లు కానీ ఇప్పుడు దారినపోయే దానయ్య కూడా బిల్డర్గా మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టడం, అనుమతించిన దానికంటే అదనపు అంతస్తులు నిర్మించడం, నిబంధనలను బేఖాతరు చేయడం నగరంలో ఈ పరిస్థితి నిత్యకృత్యంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ధనార్జనే ధ్యేయంగా.. నాణ్యతకు తిలోదకాలు**

భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సి ఉండగా.. కొందరు అక్రమ బిల్డర్లు ధనార్జనే లక్ష్యంగా,ఖర్చు తగ్గించుకునేందుకు నాసిరకం సిమెంట్,డస్ట్ కలిసిన మెటీరియల్, నాణ్యత లేని ఇసుక,ఇనుము వంటి వాటిని వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనుభవం లేని మేస్త్రీలు, కార్మికులతో పనులు చేయిస్తూ నిర్మాణ వ్యయాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా వ్యవహరించడంతో భవనాలు కూలిపోతున్నాయని పలువురు పేర్కొన్నారు. ఫలితంగా నిర్మాణంలోనే గోడలు బీటలు వారడం, స్లాబ్‌లకు సమస్యలు రావడం, కొన్నిచోట్ల నిర్మాణాలు కూలిపోవడం వంటి అనేక సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

**ప్రజల ప్రాణాలతో చెలగాటం**

అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం కలిగించే అంశం మాత్రమే కాదు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని



నిపుణులు హెచ్చరిస్తున్నారునిర్మాణ కార్మికులు సైతం సరైన భద్రతా చర్యలు లేకుండా పనిచేస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కార్మికులు భవనాలపై నుండి పడి మరణించిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఆ నిర్మాణాలపై ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రమాదం జరిగిన ప్రతిసారీ అధికారులు హడావుడిగా తనిఖీలు, కూల్చివేతల ప్రకటనలు చేయడం..కొద్ది రోజులకే పరిస్థితి మళ్లీ యథాతథంగా మారడం విమర్శలకు తావిస్తోంది.

**" స్టే" పేరుతో అక్రమాలకు శ్రీకారం.?**

కొన్ని నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన తర్వాత కోర్టులను ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకుని, వాటిని అడ్డుపెట్టుకుని నిర్మాణాలను కొనసాగించడం సర్వసాధారణంగా మారింది.ఆ కోర్టు స్టే ని తొలగించడానికి మున్సిపల్ అధికారులు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కనీసం కౌంటర్ కూడా వేయని కేసులు ఎన్నో ఉన్నాయి దానికి కారణం అక్రమ నిర్మాణదారులతో టౌన్ ప్లానింగ్ అధికారులు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కుమ్మకు కావడమే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకోసమే ఎన్ని సంవత్సరాలు గడిచిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కౌంటర్ వెయ్యరు. కోర్టు ఉత్తర్వుల అసలు పరిధి, అమలు పరిస్థితులను పరిశీలించకుండా వాటిని అక్రమ నిర్మాణాలకు రక్షణ కవచంగా మార్చుకుంటే ప్రజా భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల కనుసైగల్లోనేనా.?**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు ఫిర్యాదులు చేసిన ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఫిర్యాదులు వచ్చిన తర్వాత కూడా నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే పర్యవేక్షణ వ్యవస్థ ఎక్కడ విఫలమవుతోందో చెప్పాల్సిన బాధ్యత మున్సిపల్ శాఖ మంత్రిపై, కమిషనర్లపై ఉంది.అక్రమ నిర్మాణాలకు ఎవరి అండదండలు ఉన్నాయో సమగ్రంగా విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రమాదం జరిగినప్పుడే మేల్కొంటారా.?**

అక్రమ నిర్మాణాలు కూలిన తర్వాత, కార్మికుడు ప్రాణాలు కోల్పోయిన తర్వాత లేదా ప్రజలు గాయపడిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే నిర్మాణ దశలోనే అక్రమాలను గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మెన్, సెక్షన్ ఆఫీసర్, ఏసీపీలో ప్రాథమిక దశలోనే అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లు చేసుకుంటున్నరన్న విమర్శలు ఉన్నాయి. ప్రమాదం జరిగిన రోజున అధికారులు రంగంలోకి దిగి హంగామా చేయడం.. నాలుగు రోజులు గడవకముందే అదే ప్రాంతంలో మరో అక్రమ నిర్మాణం యదేచ్ఛగా మొదలవుతుందన్న విమర్శలు ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**అక్రమాలను ప్రశ్నిస్తే రిపోర్టర్లపైనే కేసులా.?**

ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే మీడియా కథనాలను అధికారులు స్వాగతించాల్సింది పోయి..అక్రమ నిర్మాణాలపై వార్తలు రాసిన రిపోర్టర్లపైనే అక్రమ కేసులు పెట్టడం మరింత దురదృష్టకరమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అవినీతి, అక్రమాలపై ప్రశ్నించడం జర్నలిస్టుల బాధ్యత.నిజంగా వార్తల్లో అవాస్తవాలు ఉంటే చట్టపరమైన మార్గాల్లో సమాధానం ఇవ్వాలి తప్ప.. కేసులతో గొంతు నొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని జర్నలిస్టు సంఘాలు పేర్కొంటున్నాయిఇటీవల అక్రమ నిర్మాణాలపై కథనాలు రాస్తున్న రిపోర్టర్ల పై ఒక పథకం ప్రకారం బిల్డర్లు ఎక్స్టార్షన్ పేరుతో తప్పుడు కేసులు పెట్టడం సర్వసాధారణంగా మారింది. రిపోర్టర్ల పై ఫిర్యాదులు రావడమే ఆలస్యం క్షణాలలో ఎఫ్ఐఆర్ లు



నమోదవుతున్నాయి.ఫిర్యాదులపై కనీస ప్రాథమిక విచారణ జరగకుండానే అంటే బిల్డర్ల దౌర్జన్యం,ఆర్థిక బలం ఎంత తీవ్రస్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు.

**ఎవరి ప్రాణాలకు ఎవరు బాధ్యులు.?**

ప్రభుత్వం దృష్టికి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు, మీడియా కథనాలు వస్తున్న ఎలాంటి చర్యలు లేకపోతే..రేపు ఏదైనా భారీ ప్రమాదం జరిగితే అందుకు బాధ్యత ఎవరిది.? మున్సిపల్ అధికారులదా.? స్థానిక ప్రజాప్రతినిధులదా.? ప్రాణనష్టం జరిగిన తర్వాత పరిహారాలు ప్రకటించడం కంటే ముందుగానే ప్రమాదాలను నివారించడం ప్రభుత్వ బాధ్యత.గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న మూడు మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల పరిధిలో అనుమతులు, నిర్మాణ నాణ్యత, అదనపు అంతస్తులు, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇకనైన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతుందా.? లేక మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తుందా.? అన్నదే నగరవాసుల ప్రశ్న.

## ఆటో డ్రైవర్ల బంద్‌కు ఐక్య పోరాట పిలుపు..




**నాగోల్,(ప్రజావినికిడి):**24-08-2026 సోమవారం అర్ధరాత్రి నుంచి ఆటో బంద్ నిర్వహించబడుతుంది. రాష్ట్రంలోని ప్రతి ఆటో డ్రైవర్ ఈ బంద్‌లో తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోల నిర్ణయాన్ని రద్దు చేయాలి,ఉచిత బస్సు పథకాన్ని పునఃపరిశీలించాలి,ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.మన జీవనోపాధిని కాపాడుకోవడం కోసం ఈ పోరాటం. ప్రభుత్వం మన డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకునే వరకు మన ఐక్యతను చాటుదాం-మన హక్కుల కోసం గట్టిగా పోరాడుదాం.ఒక్కొక్క డ్రైవర్‌గా కాదు అందరం ఒక్కటిగా నిలబడితేనే మన గొంతు ప్రభుత్వానికి బలంగా వినిపిస్తుంది.ఆటో డ్రైవర్ల ఐక్యత వర్ధిల్లాలి!మన హక్కుల పోరాటం విజయవంతం కావాలి!బంద్‌ను విజయవంతం చేద్దాం!బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్లకు మద్దతు తెలుపుతుంది తెలంగాణ ఆటో యూనియన్ నాయకులకు శ్యామల యాదగిరి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

## సింగరేణి కాలనీలో తీజ్ పండగ వేడుకలు..



**చంపపేట్,(ప్రజావినికిడి):**బంజారాఫెస్టివల్‌చక్రి బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు ప్రేమ్ పావని అలాగే భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి పై మీద అదేవిదంగా హైదరాబాద్ కార్యదర్శి పి.నలిని జ్యోతి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదివారం రోజు తీజ్ పండగ బంజారా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం,ఆదివారం రోజు ఈ పండగ ఘనంగా జరుపుకున్నారు.మేము పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉంది అని,చెప్పడం జరిగింది బంజారా సభ్యుల ఆనవైతిగా ఎన్నో సంవత్సరాలుగా ఆడపిల్లలు మహిళలు తొమ్మిది రోజులపాటు దీక్షతో మొలకలు నాటి మొలకెత్తిన ఆ యొక్క బుటీలను ఎంతో భక్తితో తొమ్మిది రోజులపాటు పూజలు ఆటపాటలతో సంబరాలు జరుపుకుంటున్న ఈ పండుగ అని చెప్పడం జరిగింది.

## 22ఏ పై రేవంత్‌రెడ్డి, పొంగులేటి కుమ్మక్కు

### ఆరోగ్యశ్రీ బకాయిలు, సిబ్బందికి జీతాలు చెల్లించాలి: హరీశ్



**ఉప్పల్/హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజావినికిడి):**

అన్యాయంగా ప్రైవేటు భూములను, పేదల భూములను 22ఏ నిషేధిత జాబితాలో పెట్టారని, కేవలం కమీషన్ల కోసమే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి కుమ్మక్కయ్యారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు ఆరోపించారు. నిషేదిత జాబితా నుంచి ప్రైవేటు భూములను తొలగించాలంటే ఆ భూమి విలువలో 30 శాతం కమీషన్ అడుగుతున్నారని, ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ హైకమాండ్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్ తిరుమలా మిడోస్ కాలనీలో జరిగిన 22ఏ బాదితుల సభలో మాజీ మంత్రి మల్లారెడ్డితో కలిసి హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కమీషన్ల ప్రభుత్వం, అరాచక ప్రభుత్వం కొనసాగుతోందని, ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములను గుంజుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు తప్పు చేశారంటున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటిలు సంబందిత అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని నిలదీశారు. తాజాగా రాత్రికి రాత్రే భూభారతి పోర్టల్ నుంచి మొత్తం నిషేదిత జాబితాను తొలగించారని, తప్పు చేయకపోతే ఆ జాబితాను ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ఇదో పెద్ద కుట్ర అని ఆయన ఆరోపించారు. కాగా, ప్రభుత్వ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు, సిబ్బందికి జీతాలు చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి 18 నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. ఆదివారం కొందరు ఆరోగ్యశ్రీ సిబ్బంది హరీశ్ రావును కలిశారు. తమకు వేతనాలు రావడంలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ఎక్స్‌లో సర్కారు తీరుపై మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.1,400 కోట్ల బకాయిలను, సిబ్బందికి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఒకవైపు అంజయ్య నగర్ మరోవైపు ఎల్బీనగర్

- ఎల్బీనగర్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేదా.?
- కోర్టు కేసులున్నా కొనసాగుతున్న పనులు..
- టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై తీవ్ర ఆరోపణలు..
- అంజయ్యనగర్ ఘటన తర్వాత కూడా మారని పరిస్థితులు..
- అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్..
- సహకరిస్తున్న సెక్షన్ ఆఫీసర్, ఏసీపి పై చర్యలకు స్థానికుల డిమాండ్..





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** ఒకవైపు అంజయ్యనగర్‌లో జరిగిన ఘోర ప్రమాదం నగర ప్రజలను కలవరపెడుతుండగా..మరోవైపు ఎల్బీనగర్‌లో అక్రమ నిర్మాణాలు యమ స్పీడుతో కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చన తీరుపై స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి పత్రికలో కథనాలు వచ్చిన ఫిర్యాదులు చేసిన అసలు పట్టించుకోవడం లేదని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి.

### కోర్టు కేసులున్నా డోంట్ కేర్.?

ఎల్బీనగర్ పరిధిలోని పలు నిర్మాణాలకు సంబంధించి న్యాయస్థానాల్లో వివాదాలు కొనసాగుతున్నప్పటికీ,నిర్మాణ పనులు మాత్రం ఆగడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కోర్టు పరిధిలో ఉన్న నిర్మాణాలపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉండగా.. పనులు నిరంతరాయంగా సాగుతున్నాయనే ఆరోపణలు అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. కోర్టు ఆదేశాలు, జీహెచ్ఎంసీ నిబంధనలు ఉల్లంఘించబడుతున్నాయా అనే అంశంపై జోనల్ కమిషనర్, ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### అక్రమార్కులకు అండగా అధికారిని అర్చన.?

టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చన అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తున్నారంటూ కొందరు స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, సెట్‌బ్యాక్‌లు, భవన నిర్మాణ నిబంధనలు, కోర్టు వివాదాలు వంటి అంశాలను పరిశీలించకుండా పనులు కొనసాగేందుకు పూర్తి సహకారం కల్పిస్తున్నారని వారు అంటున్నారు. అయితే విజిలెన్స్ విచారణ చేపిస్తే పూర్తి విషయాలు బయటికి వస్తాయని స్థానికులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ ఏసిపి అధికారుల వివరణ తీసుకుని వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది.

### లంచాల ఆరోపణలపై విచారణ ఏదీ.?

అక్రమ నిర్మాణాలకు సంబంధించి ముడుపులు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు కూడా తీవ్రంగా వినిపిస్తున్నాయి. లంచాలు తీసుకుని అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు అంటూ స్థానికులు మండిపడుతున్నారు.అయితే ఇవి తీవ్రమైన ఆరోపణలు కావడంతో అవి నిజమా కాదా అన్నది స్టేట్ విజిలెన్స్ అధికారులచే విచారణ ద్వారా తేలాల్సి ఉంది. అవినీతి ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రజల ప్రాణాలతో చెలగాటమా.?

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ నాణ్యత, ఫైర్ సేఫ్టీ, అత్యవసర మార్గాలు,భవన స్థిరత్వం వంటి అంశాల్లో నిర్లక్ష్యం జరిగితే అమాయక ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారుఅంజయ్యనగర్ ఘటన నుంచి అయిన జిహెచ్ఎంసి కమిషనర్లు, జోనల్ కమిషనర్లు అధికారులు పాఠాలు నేర్చుకుని ముందస్తు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### కూల్చివేతల చర్యలు ఎప్పుడు.?

ఎల్బీనగర్ పరిధిలో అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై జిహెచ్ఎంసి విజిలెన్స్,స్టేట్ విజిలెన్స్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న నిర్మాణాల వివరాలను సేకరించి, న్యాయస్థాన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలకు ఎవరు సహకరిస్తున్నారు.?

అనుమతులు ఎలా వచ్చాయి.? ఫిర్యాదులు వచ్చిన తర్వాత ఏ చర్యలు తీసుకున్నారు.? కోర్టులో ఉండగానే నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నాయి.? కోర్టు




ఆదేశాలను అధికారులు ఎందుకు అమలు చేయడం లేదు.? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు బయటపడతాయని వారు అంటున్నారు.

ఇప్పటికైన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించాలి.

ఎల్బీనగర్‌ను అక్రమ నిర్మాణాల అడ్డాగా మార్చకుండా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై స్టేట్ విజిలెన్స్ విచారణ జరిపి, తప్పు చేసిన వారు ఎవరైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల భద్రతే మొదటి ప్రాధాన్యంగా ఉండాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై కూడా పారదర్శక విచారణ జరగాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై మరిన్ని ఆధారాలు వెలుగులోకి వస్తే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు తెలియజేయాలని స్థానికులు అంటున్నారు.

# హైదరాబాద్ వచ్చాక మాట్లాడతా

- అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణపై రేవంత్
- అండగా నిలిచిన పార్టీకి, ప్రజలకు కృతజ్ఞతలు
- 'తెలంగాణ రైజింగ్ 'ను ప్రచారం చేయండి
- లండన్‌లో తెలుగు ప్రవాసులకు పిలుపు




**హైదరాబాద్: (ప్రజావినికిడి):** రాజకీయ కారణాలతో కేంద్ర ప్రభుత్వం తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారం బోస్టన్‌కు వెళ్లకుండా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైనట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత ఈ అంశానికి సంబంధించి అన్ని విషయాలపైనా మాట్లాడతానని 'ఎక్స్' వేదికగా రేవంత్ పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు బలమైన మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నానన్నారు. అలాగే జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తనకు మద్దతుగా నిలిచిన తమ పార్టీకి, నాయకులందరికీ, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పుకొంటున్నానన్నారు. గత మూడు రోజులుగా తనకు లభించిన అపారమైన మద్దతుకు తాను రుణపడి ఉన్నానని తెలిపారు. లండన్‌లో తన అన్ని సమావేశాలు, ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశానని పేర్కొన్నారు. మరోవైపు ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లోని తెలుగు ప్రవాసులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి లండన్‌లోని తెలుగు ప్రవాసులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై వారితో చర్చించిన ముఖ్యమంత్రి.. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని కోరారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను బలంగా ప్రచారం చేయడంతోపాటు రాష్ట్రానికి మంచి రాయబారులుగా నిలవాలని తెలుగు ప్రవాసులను ముఖ్యమంత్రి కోరినట్లు సీఎం కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

# తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం

# రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం..

**సికింద్రాబాద్ బోయగూడా ముదిరాజ్ భవన్ లో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆత్మీయ సమ్మేళనం..**

**హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్.. ,కో కన్వీనర్ గా గడ్డమీద శ్రీశైలం ముదిరాజ్..**



**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చింతల నీలకంఠం, బోయిని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో
తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల అధ్యక్షులను ఎన్నుకోవడం కొరకు ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలుగా ఉన్నటువంటి 10 జిల్లాల కన్వీనర్లను ఆదివారం రోజు ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి జిల్లా కన్వీనర్లు గా ఉన్నటువంటి వారు ఉమ్మడి జిల్లాలో ఏ జిల్లా కొత్త జిల్లాలుగా ఏర్పడినావో ఆ జిల్లాలకు అధ్యక్షుల నియామకం జరిగే క్రమంలో వారి బాధ్యతను నిర్వహించడానికి ప్రస్తుతం కన్వీనర్లను నియమించడం జరిగింది. హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్ అలాగే కో కన్వీనర్ గా గడ్డమీద శ్రీశైలం ముదిరాజ్ ను నియమించారు. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ కన్వీనర్ గా జి.నర్సింలు ముదిరాజ్,నారాయణపేట జిల్లా కన్వీనర్ గా నవీన్ ముదిరాజ్, సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా పరమేశ్వర ముదిరాజ్ అదేవిదంగా కో కన్వీనర్ గా బరిగే నర్సింలు ముదిరాజ్,నిర్మల్ జిల్లా కన్వీనర్ గా హనుమాన్లు ముదిరాజ్,సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా ఏ. రాంబాబు అలాగే కో కన్వీనర్ గా గోవర్ధన్ ముదిరాజ్,మెదక్ జిల్లా కన్వీనర్ గా వెంకటేశం ముదిరాజ్,కరీంనగర్ జిల్లా నేదురు సమ్మయ్య ముదిరాజ్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల్ సుమన్ ముదిరాజ్,నల్గొండ జిల్లా కన్వీనర్ గా సైదులు ముదిరాజ్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాల నుండి వచ్చినటువంటి ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా అటో కార్మికుల పిలుపు మేరకు

# ఈనెల 24న రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపు

## - రాయికల్ మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు సామల్ల ప్రసాద్

**రాయికల్ (ప్రజావినికిడి):**
నిరుద్యోగాన్ని తొలగిస్తానన్న పార్టీలు ప్రభుత్వాలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నారా అన్నది ప్రశ్నర్ధకంగా మారింది తప్ప నిరుద్యోగాన్ని మాత్రం పెంచుతున్నారు పీహెచ్డీ,ఎంఎస్సీ, బీటెక్,ఎంటెక్ విద్యార్థులు చదివి ఉద్యోగశీ రాక ప్రభుత్వం చేస్తున్న మోసాలను భరించలేక ఆటో డ్రైవర్లు గా బతుకుతున్నారు అదికాక ఆర్థిక స్తోమత లేక చదువు కోక కనీసం అటో నడిపించుకుని బతుకుతామని డ్రైవర్ల శిక్షణ పొంది ఆటోలు ఈఎంఐ ద్వారా కొనుక్కుని నడుపుకుంటూ జీవనశీ సాగిస్తున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు 2023 డిసెంబర్, 9 సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా వాగ్దానం చేసినట్టు సంవత్సరానికి 12000 ఇస్తామని వాగ్దానం చేశారు ఇప్పటివరకు 34 నెలలు గడిచిన మాకు 34 వేల రూపాయలు మాకు రావాలని ఈ నెల 24న రాష్ట్రవ్యాప్తంగా అటో, క్యాబ్,వ్యాన్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల నిరవధిక బంద్ చేయాలని రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు రాయికల్ మండల ఆటో సంక్షేమ సంఘశీ అధ్యక్షులు సామల్ల ప్రసాద్ బందుకు పిలుపునిచ్చారు

30 సంవత్సరాల నుండి ఆటో సంక్షేమ మండలి



ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే ఆటో యూనియన్లకు ఒక యాప్ తయారు చేసి ఆ యాప్ ద్వారానే బుకింగ్ చేస్తే బాగుంటుందని అలాగే సంక్షేమ మండాలి

ప్రభుత్వ ఏర్పాటు చేయాలని వాగ్దానాలు చేయండి కానీ మా ఆటో కార్మికుల పొట్ట కొట్టకండి

ఉచిత బస్సు ప్రయాణం మంచిదే

కానీ మా ఆటో డ్రైవర్ల బతుకులు కూడా కాపాడాలి!

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తర్వాతబస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య భారీగా పెరిగింది. అదే సమయంలోలోకల్ ఆటోలకు ప్రయాణికులు తగ్గిపోతేమా ఆటో డ్రైవర్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?

1030 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి లోకల్ ప్రాంతాల్లో ప్రయాణికులను తీసుకెళ్లే ఆటోలు పెరిగితేడసంవత్సరాలుగా అదే ప్రాంతంలో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న లోకల్ ఆటో డ్రైవర్ల పరిస్థితి ఏంటి?

ఆటో ఈఎంఐ లుడరోజువారీ కుటుంబ ఖర్చులుడపిల్లల చదువులుడఇంధన ఖర్చులు వాహన మెయింటెనెన్స్

ఇవన్నీ ఎలా భరించాలిమా డిమాండ్ ఒక్కటే

ఉచిత బస్సు పథకాన్ని వ్యతిరేకించడం కాదు

ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కూడా ప్రభుత్వం కాపాడాలి!

లోకల్ ఆటోలకు రక్షణ కల్పించాలి. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

మా కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి.

ఆటో డ్రైవర్ కూడా ఒక కుటుంబానికి ఆధారం!

మా కష్టం కనిపించాలిమా బాధ వినిపించాలి

మా జీవనోపాధికి న్యాయం జరగాలి ఆటో డ్రైవర్ల ఐక్యతే మా బలం మా హక్కుల కోసం మా గొంతు ఒక్కటే! ఈనెల 24న బందుకు సహకరించాలని రాయికల్ మండల ఆటో యూనియన్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సామాల్ల ప్రసాద్ తెలిపారు

# జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా గడల శ్రీనివాస్

**ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటన**

**ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లోనూ పోటీ**

**జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ప్రకటన జనసేనలోకి కొండా సుస్మిత!?**

**హైదరాబాద్, ఖమ్మం (ప్రజావినికిడి):**
ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తమ అభ్యర్థిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావును జనసేన పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం జనసేన అధికార ప్రతినిధి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ సమన్వయకర్తగా ఉన్న డాక్టర్ గడల గతంలో రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులుగా పనిచేశారు. డాక్టర్ గడల శ్రీనివాసరావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దించాలనే ప్రతిపాదనను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాము తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి శంకర్ గౌడ్ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. గడల అభ్యర్థిత్వానికి జనసేన చీఫ్ సుముఖత వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ స్థానంలో ఎమ్మెల్సీగా ఉన్న తీన్మార్ మల్లన్న పదవీ కాలం త్వరలోనే ముగియనుంది. 2027 మార్చిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కాగా, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాము అధ్యక్ష తన ఖమ్మంలో ఆదివారం జనసేన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.
త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా పరిషత్, మండల పరిషత్, ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలపైఈ సమావేశంలో చర్చించారు. సమావేశం



అనంతరం మీడియాతో తాళ్లూరి రాము మాట్లాడుతూ.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జనసేన అభ్యర్థిగా గడల శ్రీనివాస్ పేరును పార్టీ ఖరారు చేసిందని, మరో పట్టభద్రుల స్థానానికి అభ్యర్థి పేరును వారం రోజుల్లో ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలో త్వరలో జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలతోపాటు ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటించారు. సెప్టెంబరు 13న జనసేన పార్టీ అధ్యర్యంలో జనసేన శంఖారావం నిర్వహించనున్నామని తెలిపారు. గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్చార్జికి కృతజ్ఞతలు తెలిపారు. జనసేను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తున్నామని, లోక్‌సభ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించనున్నామని చెప్పారు



## ప్రజలకు న్యాయం జరిగేది కన్స్యూమర్ ఫోరంలోనే..




**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి):** నిత్యజీవతంలో ప్రతి వ్యక్తికి ఎక్కడో ఓ చోట అన్యాయం జరుగుతూనే ఉంటుంది. కానీ ఆ వ్యక్తికి ఎక్కడ న్యాయం జరుగుతుందో తెలియక ఆవేదనలో ఉంటాడు. అలాంటి వారికి న్యాయం జరిగేది కేవలం కన్స్యూమర్ ఫోరంలోనే జరుగుతుందని ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ నేషనల్ ప్రిన్స్‌పల్ జనరల్ సెక్రటరీ దేవేంద్ర తివారీ అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో హైదరాబాద్ తెలంగాణ సౌత్‌జోన్ ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నేషనల్ ప్రిన్స్‌పల్ దేవేందర్ తివారి, విక్యాత్ షన్నెయ్ హాజరై మాట్లాడారు. ఏ వస్తువులు తీసుకున్న వాటిపై ధరకంటే ఎక్కువ తీసుకుంటారో అలాంటి వారిని శిక్షించడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రొడక్ట్ తీసుకుంటే వాటిపై డేట్ అయిపోవడం, మళ్లీ తిరిగి ప్రశ్నిస్తే షాపు యజమాని బెదిరించడం జరుగుతుందని అన్నారు. అలాంటి వారు ఎవ్వరి దగ్గర వెళ్లకుండా తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కన్స్యూమర్ ఫోరం తమ బృందం ఉంటుందని వెల్లడించారు. వారిని సంప్రదించడం ద్వారా న్యాయం జరుగుతుందని సూచించారు. ఈ సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో ఏపీ స్టేట్ రమేష్ గజాల,టీజీ ఉమెన్ ప్రసిడెంట్ సమీనా,టీజీ నేషన్ వర్కింగ్ వుమెన్ ఇన్వటీ చాలనా అమీనా బేగమ్, తెలంగాణ యువ ఎన్నారై షేక్ ఆషిక్,తెలంగాణ ప్రసిడెంట్ అమినూత కిషోర్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## 100 గంజాయి పాకెట్లను స్వాధీనం..

**నాంపల్లి, (ప్రజావినికిడి):**
మేడ్చల్ మల్కాజిగిరి ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సీఐ కోటమ్మ సిబ్బంది కలిసి ఉపాధ్యాయ రీత అనే వ్యక్తి వద్ద 100 గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని తూకమేగా 735 గ్రాములు గా ఉన్నట్లు గుర్తించారు. అప్పిగూడ మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి పాకెట్లను మల్లేపల్లి ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి దగ్గర తీసుకున్నట్లు నిందితుడు విచారణలో వెల్లడించారు. నిందితున్ని గంజాయి పాకెట్లను ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ కోటమ్మ తెలిపారు.




## ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు

**పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్**



**జిల్లేడు చౌదరిగూడెం,(ప్రజావినికిడి):**
మండల పరిధిలోని గుంజల్ పహాడ్,గాలిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్,మాజీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులతో కలసి పండుగ వాతావరణంలో గృహ ప్రవేశ మహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు ప్రభుత్వం తరపున నూతన వస్త్రాలు అందజేశారు. మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ,అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యం,సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేద కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను నిజం చేసిన ముఖ్యమంత్రికి,తమ నియోజకవర్గ సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో తమ దశాబ్దాల కల నెరవేరిందని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని లబ్దిదారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ వారి వార్షికోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**హాయత్ నగర్,(ప్రజావినికిడి):** హయత్ నగర్ డివిజన్ హుడా సాయి నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ వారి వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

# క్లీన్‌స్వీప్‌పై గురి

నేటి నుంచి లంకతో భారత్ రెండో టెస్టు ఉదయం 10 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో కొలంబో: విదేశీ గడ్డపై మూడేండ్ల విరామం తర్వాత టెస్టు సిరీస్ కైవసం చేసుకునేందుకు భారత్ సన్నద్ధమైంది. తొలి టెస్టులో అద్భుత విజయం సాధించిన గిల్‌సేన శ్రీలంకతో ఆదివారం మొదలయ్యే రెండో, ఆఖరి టెస్టులోనూ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈ పోరులోనూ నెగ్గి 2-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ 57.58 శాతంతో నాలుగో స్థానానికి ఎగబాకే అవకాశం ఉంది.గిల్, జైస్వాల్ మెప్పిస్తారా?తొలి టెస్టులో భారీ శతకంతో మెరిసిన పడిక్కల్, ఫిఫ్టీలతో ఆకట్టుకున్న కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, జురెల్ అదే ఫామ్ కొనసాగిస్తే జట్టుకు తిరుగుండదు. అదే సమయంలో కెప్టెన్ గిల్, ఓపెనర్ జైస్వాల్ బ్యాట్ల నుంచి కూడా పరుగులు రావాలని మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. తొలి టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో గిల్ విఫలం అవ్వగా.. జైస్వాల్ తొలి ఇన్నింగ్స్‌లో శుభారంభం దక్కినా మంచి స్కోరు చేయలేకపోయాడు. గతేడాది ఢిల్లీలో వెస్టిండీస్‌పై సెంచరీ చేసిన తర్వాత జైస్వాల్ ఆడిన గత ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో ఒక్క ఫిఫ్టీ మాత్రమే కొట్టాడు. మరోవైపు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత 10 టెస్టుల్లో 73 సగటుతో 1100 పరుగులు చేసిన గిల్, సారథిగా తన తొలి విదేశీ సిరీస్ విజయాన్ని అందుకోవాలని ఆరాటపడుతున్నాడు అందుకోసం బ్యాటర్‌గా తన మార్కు చూపెట్టాల్సిన అవసరం ఉంది. ఇక, గాలె టెస్టులో తీవ్రంగా నిరాశపరిచిన స్పిన్నర్ కుల్‌దీప్ స్థానంలో ఆఫ్ స్పిన్నర్ సారాంశ్ జైన్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. లంక బ్యాటింగ్ లైనప్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటంతో జట్టు యాజమాన్యం ఈ మార్పుపై ఆలోచిస్తోంది. మరోవైపు శ్రీలంక తమ టాపార్డర్‌ను బలోపేతం చేసేందుకు ఫామ్‌లో ఉన్న కొత్త ఓపెనర్ కమిల్ మిషారా, సహన్ అరచ్చిగేను జట్టులోకి తీసుకుంది. తొలి టెస్టులో చేసిన తప్పిదాలు సరిదిద్దుకొని ఈ మ్యాచ్‌లో నెగ్గి సిరీస్‌ను పంచుకోవాలని ధనంజయ డిసిల్వా కెప్టెన్సీలోని ఆతిథ్య జట్టు భావిస్తోంది. ఇక, కొలంబోలో వర్ష సూచన తక్కువే ఉంది. పొడిగా ఉన్న పిచ్‌పై కాస్త పచ్చిక కనిపిస్తోంది కాబట్టి పేసర్లకు కొంత అనుకూలించొచ్చు.

# భారత్ ఖేల్ ఖతం

## 1-3 నెదర్లాండ్స్ చేతిలో ఓటమి

## సెమీస్ ఆశలు గల్లంతు

## నేడు ఆసీస్‌తో అమ్మాయిల మ్యాచ్

ఆమ్స్టెల్వీన్: పురుషుల హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు మళ్లీ నిరాశే. మెగా టోర్నీలో ఐదు దశాబ్దాల తర్వాత చాంపియన్‌గా నిలవాలని ఆశించిన జట్టు పోరాటం సెమీఫైనల్ చేరకుండానే ముగిసింది. శనివారం కచ్చితంగా నెగ్గాల్సిన రెండో రౌండ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా 1-3తో ఒలింపిక్ చాంప్ నెదర్లాండ్స్ చేతిలో పరాజయం పాలైంది. ఆఖరి 10 నిమిషాల్లో చేసిన పొరపాట్లు మన జట్టును దెబ్బతీశాయి. తొలి రెండు క్వార్టర్స్‌లో డిఫెండర్లు డచ్ దాడిని సమర్థవంతంగా అడ్డుకోవడంతో ఫస్టాఫ్ 0-0తో ముగించింది. కానీ, ద్వితీయార్థంలో డచ్ టీమ్ వరుస ఫీల్డ్ గోల్స్‌తో విరుచుకుపడింది.41వ నిమిషంలో టెల్గెన్‌క్యాంప్, 51వ నిమిషంలో హుడెమేకర్స్ చెరో గోల్ కొట్టగా.. తర్వాతి నిమిషంలోనే లభించిన పెనాల్టీ కార్నర్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ డ్రాగ్ ఫ్లిక్‌తో గోల్ చేసి భారత శిబిరంలో ఆశలు రేపాడు. కానీ, 55వ నిమిషంలో థిజ్స్ వాన్ డామ్ సునాయాస గోల్ కొట్టి నెదర్లాండ్స్ విజయాన్ని ఖాయం చేశాడు. దాంతో, హాకీ ప్రపంచకప్ చరిత్రలో భారత్ ఒక్కసారి కూడా ఓడని రికార్డును డచ్ టీమ్ కొనసాగించింది. కాగా, మహిళల టోర్నీలో ఆదివారం జరిగే మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ పోటీ పడనుంది. ఇందులో గెలిస్తే సెమీస్ చేరుతుంది.




# కాంస్యమే కనకమాయె

## గాయత్రి జోడీకి కంచు పతకం

## సెమీస్‌లో ప్రపంచ నం.1 జంట చేతిలో పరాజయం

న్యూఢిల్లీ: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత డ'బుల్లెట్స్' పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ అసాధారణ ఆటకు కాంస్య పతకం లభించింది. అన్‌సీడెడ్‌గా, ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగి ప్రపంచ మేటి షట్లర్లు, ముగ్గురు సీడెడ్ ద్వయాలను మట్టికరిపిస్తూ దూసుకెళ్తున్న భారత ద్వయం అద్భుత పోరాటం అంతిమ గమ్యం వరకూ చేరలేకపోయింది. స్వర్ణంపై గురి పెడుతూ ముందుకెళ్లిన ఈ యువ షట్లర్లు సెమీఫైనల్లో ప్రపంచ నంబర్ వన్ ప్రత్యర్థులకు తలవంచి కంచు పతకంతో తిరిగొచ్చారు. శనివారం జరిగిన సెమీఫైనల్లో ప్రపంచ 39వ ర్యాంకర్ అయిన గాయత్రి-ట్రీసా 21-18, 13-21, 8-21తో టాప్ సీడ్, డిఫెండింగ్ చాంపియన్ లియు షెంగ్ షు-టాన్ నింగ్ (చైనా) చేతిలో పోరాడి ఓడారు. గంటా 11 నిమిషాల పాటు సాగిన ఈ హోరాహోరీ పోరులో తొలి గేమ్‌ను గెలుచుకుని ఔరా అనిపించిన భారత జంట ఆ తర్వాత చైనా డ్రాగన్ల ఆధిపత్యానికి లొంగిపోయింది. అయినా ఈ మెగా టోర్నీ మహిళల డబుల్స్‌లో గుత్తా జ్వాల-అశ్విని పొన్నప్ప (2011) తర్వాత మెడల్ గెలిచిన రెండో ద్వయంగా.. ఈ విభాగంలో 15 ఏండ్ల సుదీర్ఘ విరామం అనంతరం దేశానికి పతకం అందించిన షట్లర్లుగా కొత్త చరిత్ర సృష్టించారు. ఆశలు రేపి..చైనా ద్వయంతో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో ఒకేసారి నెగ్గిన గాయత్రి-ట్రీసా ద్వయం ఈ పోరును అద్భుతంగా ఆరంభించింది. తొలి గేమ్‌లో 7-2తో ఆధిక్యంలోకి దూసుకెళ్లి చైనా జోడీపై ఒత్తిడి పెంచింది. కానీ, ప్రత్యర్థులు పుంజుకొని వరుసగా 10 పాయింట్లు సాధించి బ్రేక్ టైమ్‌కు 11-7తో ముందంజలో నిలిచారు. ఈ దశలో మళ్లీ జోరు పెంచిన భారత ద్వయం వరుసగా 6 పాయింట్లు సాధించి 12-12తో స్కోరు సమం చేసింది. ట్రీసా క్రాస్ కోర్ట్ విన్నర్‌తో ఆధిక్యంలోకి వెళ్ళింది. 16-18తో రెండు పాయింట్ల వెనుకంజలో ఉన్న దశలో స్టేడియంలోని 8 వేల మంది అభిమానుల కేరింతల గాయత్రి-ట్రీసా అసాధారణ ఆటతీరును కనబరిచారు. ముఖ్యంగా ట్రీసా పవర్‌ఫుల్ స్మాష్‌లతో విరుచుకుపడింది. దాంతో వరుసగా 5 పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను నెగ్గిన భాతర అమ్మాయిలు.. నంబర్ వన్ ద్వయానికి షాకిచ్చేలా కనిపించారు. ఆత్మరక్షణలోకి..తొలి గేమ్ నెగ్గిన ఉత్సాహంలో రెండో గేమ్‌లోనూ భారత జోడీ పోటాపోటీగా ఆడింది. కానీ, స్కోరు 12-12 వద్ద జరిగిన 49 షాట్ల సుదీర్ఘ ర్యాలీలో చైనా ప్లేయర్లు కీలక పాయింట్ నెగ్గడం మ్యాచ్‌లో టర్నింగ్ పాయింట్. అక్కడి నుంచి ఏకాగ్రత కోల్పోయిన గాయత్రి-ట్రీసా జంట దూకుడు బదులు ఆత్మరక్షణలోకి వెళ్లింది. పదే పదే పొరపాట్లు చేయడంతో చైనా జోడీ వరుస పాయింట్లతో ముందుకెళ్తూ మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. . తమ ర్యాంక్ (39) తక్కువే అయినా ఎదురుగా ఏ దిగ్గజ జంటనైనా ఓడించగల సామర్థ్యం ఉందనే నమ్మకాన్ని వారిలో బలపరిచాం. గాయత్రి కోర్టులో ఆడుతున్నప్పుడు కోచ్‌గా నా ఇతర ప్లేయర్లను చూసినట్లే చూస్తాను. కానీ ఒకే కుటుంబంలో ఇద్దరు క్రీడాకారులు ఉండటం.. ఇద్దరూ అర్జున అవార్డు గ్రహీతలు కావడం చాలా అరుదు. దేవుడి దయ వల్ల ఇది సాధ్యమైంది. గాయత్రి ప్రదర్శన, ఆమె క్రమశిక్షణ చూసి తండ్రిగా ఎంతో గర్వపడుతున్నా.

# రెండో రోజే చేతులెత్తేసిన బంగ్లాదేశ్..

## సెకండ్ టెస్టులో ఆసీస్ ఇన్నింగ్స్ విజయం

బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టెస్టు లో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. కేవలం రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో చిత్తుచేసింది. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 1-1 తో సమం చేసింది. స్వదేశంలో జరిగిన తొలి టెస్టు లో ఎదురైన అనూహ్య ఓటమికి ఈ విజయంతో ఆసీస్ ప్రతీకారం తీర్చుకుంది.ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా పేస్ బౌలర్లు నిప్పులు చెరిగారు. ముఖ్యంగా మిచెల్ స్టార్క్ (10 వికెట్లు), ప్యాట్ కమిన్స్ (6 వికెట్లు) ధాటికి బంగ్లా బ్యాటర్లు నిలువలేకపోయారు. ఆసీస్ పేసర్ల ఉధృతికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే కుప్పకూలగా.. రెండో ఇన్నింగ్స్‌లో 95 పరుగులకే ఆలౌట్ అయింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 210 పరుగులు చేసింది. రెండో రోజు 165/8 ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ కొనసాగించిన ఆసీస్‌ను కామెరూన్ గ్రీన్ (67), నాథన్ లయన్ (32 నాటౌట్) ఆదుకున్నారు.వీరి కీలక భాగస్వామ్యం ఆసీస్‌కు విలువైన ఆధిక్యాన్ని అందించింది. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిఫుల్ ఇస్లాం ఒక్కడే 7 వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన కనబరిచాడు. పేస్‌కు అనుకూలించిన పిచ్‌పై ఆస్ట్రేలియా బౌలర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడంతో ఈ మ్యాచ్ రెండో రోజు రెండో సెషన్‌లోనే ముగిసింది.




# శ్రీలంకతో రెండో టెస్టు.. పడిక్కల్ సెంచరీ.. భారత్ 300/5.. ముగిసిన తొలి రోజు ఆట

కొలంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది. తొలి రోజు ఆట పూర్తయ్యే సమాయానికి ఇండియా 300 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది. భారత యువ ఆటగాడు దేవ్‌దత్ పడిక్కల్ తొలి రోజు ఆటలో సెంచరీ సాధించాడు. పడిక్కల్‌కు వరుసగా ఇది రెండో సెంచరీ. శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో కూడా అతడు సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే.193 బంతుల్లో అతడు 117 పరుగులు చేశాడు. కేశర నువాంత బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. ఆట ముగిసే సమయానికి ధ్రువ్ జరెల్ 7 పరుగులతో, సారాంశ్ జైన్ 4 పరుగులతో క్రీజులో ఉన్నారు. మ్యాచుకు ముందు టాస్ గెలిచిన ఇండియా బ్యాటింగ్ ఎంచుకుంది. యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. 11 ఓవర్లకు 37 పరుగుల వద్ద ఇండియా తొలి వికెట్ కోల్పోయింది. 18 పరుగులు చేసిన రాహుల్.. లాహిరు కుమార బౌలింగ్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం దేవ్‌దత్ పడిక్కల్ బ్యాటింగ్‌కు దిగాడు. తర్వాత యశస్వి జైశ్వాల్ 45 పరుగులకు ఔటయ్యాడు.17వ ఓవర్లో ఇండియా 66 పరుగుల వద్ద అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో జైశ్వాల్ బౌల్డయ్యాడు. తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌కు దిగాడు. తర్వాత గిల్, పడిక్కల్ నెమ్మదిగా ఆడారు. గిల్ 99 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. తర్వాత 108 బంతులకు అదే 50 పరుగులకు ఔటయ్యాడు. అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో నిరోషన్ డిక్వెల్లాకు క్యాచ్ ఇచ్చి, వెనుదిరిగాడు. తర్వాత రిషబ్ పంత్ క్రీజులోకి వచ్చాడు. అయితే, 3 పరుగుల వద్ద రిషబ్ పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అనంతరం రవీంద్ర జడేజా బ్యాటింగ్‌కు వచ్చాడు. ఈ సమయంలో 58 ఓవర్లు పూర్తికాగా, ఇండియా స్కోరు 208/3గా ఉంది.క్రీజులో ఉన్న పడిక్కల్, జడేజా బాధ్యతాయుతంగా ఆడారు. పడిక్కల్ 168 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తర్వాత ఇండియా స్కోర్ 281 పరుగుల వద్ద ఉండగా నాలుగో వికెట్ కోల్పోయింది. పడిక్కల్ 117 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అనంతరం రవీంద్ర జడేజా 43 పరుగులు చేసి, అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. తర్వాత సారాంశ్ జైన్ బ్యాటింగ్‌కు దిగాడు. ఆట ముగిసే సమయానికి భారత్ 85 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి, 300 పరుగులు చేసింది. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో మూడు వికెట్లు తీయగా, లాహిరు కుమార, కేశర నువాంత్ ఒక్కో వికెట్ తీశారు.







# పడిక్కల్, గిల్ హాఫ్ సెంచరీలు.. నిలకడగా ఆడుతున్న టీమిండియా

శ్రీలంకతో ఆదివారం కొలంబో వేదికగా మొదలైన రెండో టెస్ట్‌లో భారత్ నికలడైన ఆటను ప్రదర్శిస్తోంది. దేవదత్ పడిక్కల్(61), శుభ్‌మన్ గిల్(50) అజేయ అర్ధశతకాలతో రాణించారు. ప్రస్తుతం భారత్ 50.3 ఓవర్లలో 2 వికెట్ల 185 పరుగులు చేసింది. అంతకు ముందు దూకుడుగా ఆడిన యశస్వి జైస్వాల్ (45) పరుగులు చేసి అశితా ఫెర్నాండో బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. కేఎల్ రాహుల్(18) పరుగులు చేసి వెనుదిరిగాడు. కాగా, సారాంశ్ జైన్ టీమిండియా తరఫున ఆరంగేట్రం చేశాడు. మరోవైపు ఈ పోరులోనూ నెగ్గి 2-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ 57.58 శాతంతో నాలుగో స్థానానికి ఎగబాకే అవకాశం ఉంది.



# భన్సాలీ మైథలాజికల్ మూవీలో కరీనా, ధనుష్.. క్లారిటీ ఇచ్చిన దర్శకుడు!

సంచలన దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్, టాలెంటెడ్ హీరో ధనుష్ ప్రధాన పాత్రల్లో ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కనున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై ప్రముఖ దర్శకుడు పి.ఎస్. మిత్రన్ స్పందిస్తూ ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు. 'సర్దార్ 2' ప్రమోషన్స్‌లో భాగంగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, డేట్స్ సర్దుబాటు చేసే పనిలో ఉన్నామని, త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందని ఆయన ధృవీకరించారు.ఈ సినిమా పూర్తిగా మైథలాజికల్ నేపథ్యంలో సాగే ఓ భారీ అడ్వెంచర్ జంగిల్ డ్రామాగా తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశకు చేరుకుందని, దీని ప్రీ-ప్రొడక్షన్ పనులు 2026 నవంబర్‌లో ప్రారంభమై, 2027 జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ సినిమాతో దర్శకుడు పి.ఎస్. మిత్రన్ హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టనున్నారు. అంతేకాకుండా, ఈ చిత్రంలో ధనుష్ మరియు కరీనా కపూర్ జంటగా నటించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. మరోవైపు, 'దేవ్‌దాస్' చిత్రం తర్వాత కరీనా కపూర్, సంజయ్ లీలా భన్సాలీ కాంబినేషన్‌లో మళ్లీ ఇన్నాళ్లకు సినిమా వస్తుండటంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 2002లో వచ్చిన 'దేవ్‌దాస్' చిత్రంలో ముందుగా కరీనాను సంప్రదించినప్పటికీ, ఆ తర్వాత ఆ పాత్ర అశ్వర్యరాయ్ బచ్చన్‌కు వెళ్లడంతో వీరి మధ్య చిన్నపాటి మనస్పర్థలు వచ్చాయి. దశాబ్దాల తర్వాత ఈ కాంబో మళ్లీ రిపీట్ కానుండటం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే, కరీనా కపూర్ నటించిన తాజా చిత్రం 'దాయ్రా' మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్ సరసన సెప్టెంబర్ 18, 2026న థియేటర్లలో విడుదల కానుంది.



# భర్త చనిపోతే బొట్టు, గాజులు ఎందుకు తీసేయాలి.. అనసూయ ప్రశ్నలపై నెట్టింట హాట్ డిబేట్..

సినీనటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. నెట్టింట తనపై వచ్చే విమర్శలు, ట్రోలింగ్‌కు తరచూ దీటుగా స్పందించే అనసూయ.. తాజాగా భారతీయ సంప్రదాయాలు, మహిళల అలంకరణలు, వితంతువులు పాటించే ఆచారాలపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీశాయి. తన తల్లి వ్యక్తిగత జీవితాన్ని ఉదాహరణగా చెబుతూ అనసూయ పంచుకున్న భావోద్వేగ వీడియో ఒకవైపు పలువురిని ఆలోచింపజేస్తుండగా.. మరోవైపు ఆమె వ్యాఖ్యలపై విమర్శలు, ట్రోలింగ్ కూడా కొనసాగుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో అనసూయ తన తల్లి గురించి భావోద్వేగంగా మాట్లాడారు. గతంలో తన తల్లి కళ్లకు కాటుక పెట్టుకుని, నుదుట బొట్టు ధరించి, తలలో పూలు పెట్టుకుని ఎంతో నిండుగా, అందంగా కనిపించేదని గుర్తుచేసు కున్నారు.అయితే మూడేళ్ల క్రితం తన తండ్రి మరణించిన తర్వాత తల్లి ఈ అలంకరణలన్నింటికీ దూరమవడం తనను ఎంతగానో బాధించిందని చెప్పారు. చిన్నప్పటి నుంచి అమ్మ, అమ్మమ్మలు ఆడపిల్లలకు గాజులు, గజ్జెలు, కాటుక, గోరింటాకు వంటి అలంకరణలను పరిచయం చేస్తారని అనసూయ అన్నారు. అలాంటి అలంకరణలను ఒక మహిళ వ్యక్తిత్వం, ఇష్టం కంటే ఆమె వైవాహిక జీవితంతో ఎందుకు ముడిపెడతారని ప్రశ్నించారు. మహిళలు ఇష్టపడే కట్టు, బొట్టు, గాజులు, పూలు వంటి అలంకరణలను భర్త జీవించి ఉన్నాడా లేదా అనే అంశంతో ఎందుకు అనుసంధానిస్తారని అనసూయ తన వీడియోలో ప్రశ్నించారు. పుట్టుకతోనే మహిళలకు అలవాటైన కొన్ని అలంకరణలను పెళ్లి తర్వాత సంప్రదాయాల పేరుతో భర్తకు ముడిపెట్టడం, భర్త మరణించిన తర్వాత వాటిని దూరం చేయడం తనకు బాధ కలిగిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.ఒకవేళ జీవితంలో అలాంటి అలంకరణలను తీసేయాల్సిన పరిస్థితి వస్తే.. భర్త మరణంతోనే ఎందుకు ఆ నిర్ణయం ఉండాలని, ఆ సంప్రదాయాల వెనుక ఉన్న కారణాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందనే కోణంలో అనసూయ తన భావాలను వ్యక్తం చేశారు. అయితే అనసూయ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె ప్రశ్నల్లో ఆలోచించాల్సిన అంశం ఉందని మద్దతు ఇస్తుండగా.. మరికొందరు మాత్రం ఆమెను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా భర్త బతికున్నప్పటికీ బొట్టు లేకుండా కనిపించే అనసూయ.. ఇప్పుడు బొట్టు, గాజుల గురించి ప్రశ్నించడం ఎంతవరకు సమంజసం? అంటూ కొందరు నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఆమె షేర్ చేసిన వీడియోలో కూడా నుదుట బొట్టు లేకపోవడాన్ని ఎత్తిచూపుతూ కామెంట్లు చేస్తున్నారు.

# యష్ 'టాక్సిక్' అడ్వాన్స్ బుకింగ్స్ సునామీ.. రూ. 27 కోట్లు దాటిన వసూళ్లు!




ప్రముఖ నటుడు యష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆగస్టు 26న విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. ఇండస్ట్రీ నివేదిక ప్రకారం ఈ చిత్రం దేశవ్యాప్తంగా బ్లాక్ చేయబడిన సీట్లతో కలిపి రూ. 27 కోట్ల మార్క్‌ను దాటేసింది. కేవలం ఐదు భాషల్లోనే ఇప్పటివరకు 4 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. కేవలం బ్లాక్ చేసిన సీట్లను మినహాయించినా కూడా అడ్వాన్స్ గ్రాస్ రూ. 18 కోట్లకు పైగా ఉండటం విశేషం.ఈ పాన్-ఇండియా చిత్రానికి కర్ణాటకలో భారీ స్పందన లభిస్తోంది. ఒక్క కర్ణాటకలోనే రూ. 14.2 కోట్ల కలెక్షన్లు రాగా, మహారాష్ట్రలో రూ. 2.44 కోట్లు, గుజరాత్‌లో రూ. 1.74 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. నగరాల వారీగా చూస్తే బెంగళూరులో అత్యధికంగా రూ. 8.89 కోట్లు వసూలు కాగా, మైసూర్, కలబురగి తదితర ప్రాంతాల్లో కూడా అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా కొనసాగుతున్నాయి. కన్నడ 2D వర్షన్‌తో పాటు హిందీ 2D, హిందీ ఐమ్యాక్స్ వెర్షన్లకు కూడా మంచి డిమాండ్ కనిపిస్తోంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాలో కియారా అద్వానీ, నయనతార, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'ఎ' (A) సర్టిఫికేట్ జారీ చేసింది. యష్ గత చిత్రం 'కేజీఎఫ్: చాప్టర్ 2' తో పోలిస్తే ఇది మరింత భారీ అంచనాల మధ్య విడుదలవుతుండటంతో ట్రేడ్ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. చివరి గంటల్లో ఈ బుకింగ్స్ మరింత పుంజుకునే అవకాశం ఉంది.

# బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో తృప్తి డిమ్రి హొయలు.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా కొత్త కలెక్షన్



పాపులర్ ఫ్యాషన్ యాక్సెసరీస్ బ్రాండ్ ౹ యానిమల్ భామ తృప్తి డిమ్రి తొలి బ్రాండ్ అంబాసిడర్‌గా నియామకమైన విషయం తెలిసిందే. ఈ బ్రాండ్ రీసెంట్‌గా ఇప్పుడు ఇండియాలో సరికొత్త ఐకానిక్ సెక్సీ కలెక్షన్స్‌ను లాంచ్ చేసి నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ కోసం బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో మెరిసింది తృప్తి డిమ్రి. బ్లాక్ స్టైలిష్ కాస్ట్యూమ్స్‌లో డైమండ్ జ్యువెలరీ, సాఫ్ట్ వేవ్స్, రేడియేటింగ్ బోల్డ్ అవతార్‌లో గ్లామరస్‌గా కనిపిస్తూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది.ఢిల్లీలోని ఆంబియెన్స్ మాల్స్ విక్టోరియా సీక్రెట్ వద్ద కొత్త కలెక్షన్ లాంచ్ చేశారు. సెక్సీ కలెక్షన్లు ఎప్పుడూ కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే స్వయం వ్యక్తీకరణను మరింత పెంపొందించే విధంగా చేస్తాయని తృప్తి డిమ్రి చెప్పుకొచ్చింది. తృప్తి డిమ్రి ఈ ఏడాది ఓ రోమియో, మా బెహన్ సినిమాల్లో మెరిసింది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో ప్రభాస్ నటిస్తోన్న స్పిరిట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613